Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 89 | Thursday 06.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 89 | గురువారం 06. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

ఇప్పటివరకు బాబు ఇచ్చింది...

## బోడి సున్నా...



బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ: జగన్

తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ మీడియా సమావేశం

అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదని ఆగ్రహం

అందుకే మీడియా ముందుకు వచ్చామన్న మాజీ సీఎం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదని ఎద్దేవా

తాడేపల్లిలోని వైసీపీ ఆఫీసులో బుధవారం మీడియాతో మాట్లాడిన జగన్

ఈ సందర్భంగా జనసేనానిపై ఘాటు వ్యాఖ్యలు

పవన్ తన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచారంటూ ఎద్దేవా

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : 'బాబు ష్యూరిటీ.. భవిష్య త్తుకు గ్యారెంటీ' అని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు మోసం తప్ప ఏమీ చేయడం లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈరోజు తాడేపల్లిలోని తమ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. "చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదు. దత్తపుత్రుడితో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫోస్టో హామీలపై అడిగితే మిగతా 2 లో

ఓ పార్టీ సభ్యులు అసెంబ్లీ హుందాతనాన్ని...

## దెబ్బతీస్తున్నారు

: మంత్రి నాదెండ్ల



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఓ పార్టీ సభ్యులు అసెంబ్లీ హుందాతనాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. ఆ పార్టీ సభ్యుల ప్రవర్తనపై సభా హక్కుల కమిటీకి స్పీకర్ ఫిర్యాదు చేయాలని కోరారు. సభా హక్కులను విస్మరించి, ప్రజలను తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నానని నాదెండ్ల మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. సభా హక్కుల కమిటీకి ఈ అంశాన్ని రిఫర్ చేయాలని ఆయన స్పీకర్ ను కోరారు. "సభా హుందాతనాన్ని కాపాడే బాధ్యత సభ్యులందరిపైనా ఉంది. ఓ పార్టీ సభా నియమాలను దుర్వినియోగం చేస్తూ నిరాధార ఆరోపణలు మిగతా 2 లో

రైతులకు కూటమి ప్రభుత్వం...

## అండగా ఉంటుంది

'అన్నదాత సుఖీభవ' పథకంపై కీలక ప్రకటన చేసిన అచ్చెన్నాయుడు

మే నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేస్తామన్న అచ్చెన్నాయుడు


అర్హత కలిగిన రైతులకు రూ. 20 వేలు ఇస్తామని వెల్లడి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : మే నెల నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగిన రైతులందరికీ రూ. 20 వేల నగదు అందజేస్తామని చెప్పారు. కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' అమలుపై విధివిధానాలను ఖరారు చేస్తున్నామని తెలిపారు. రైతులను గత వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని... కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. భూసార పరీక్షలు లేవు, వ్యవసాయ మిగతా 2 లో

ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే...

## చరిత్ర క్షమించదు



సిద్దిపేట, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు అని హరీశ్‌రావు మిగతా 2 లో

తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్...

## గ్రహించడంలేదు

పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?: నారా లోకేశ్

పవన్ కల్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు - జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్న నారా లోకేశ్

అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని వ్యాఖ్యలు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ మనిషి కార్పొరేటర్ కు ఎక్కువ... ఎమ్మెల్యేలకు తక్కువ... జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ పవన్ పై జగన్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై లోకేశ్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎంపై జగన్ వి దిగజారుడు మాటలని విమర్శించారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే మిగతా 2 లో



భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి...

## రేవంత్ సర్కార్‌ది

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలా కోరు తనానికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ మ మిగతా 2 లో

ఐదేళ్లు అధికారం ఇస్తే...

## గాడిదలు కాశారా?

: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆగని మల్టీ మార్కెటింగ్ మోసాలు

పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ! తక్కువ టైమ్‌లో.. ఎక్కువ ఆదాయం! ఇంట్లో నుంచే.. బీరువాల నిండా సంపాదించండి! ఇలాంటి ప్రకటనలతో.. ముందూ వెనకా ఆలోచించకుండా.. అత్యాశకు పోయి ఎంతో మంది భారీగా నష్టపోతున్నారు. నెట్‌వర్కింగ్ పేరుతో కొందరు కేటుగాళ్లు నట్టేట ముంచేస్తున్నారు. బిజినెస్, ప్రొడక్ట్, మార్కెటింగ్ అంటూ తెలివిగా మోసం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో.. ఈ తరహా మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు పెరిగిపోయాయ్. ఇప్పటికైనా మేలుకోని.. తేరుకోకపోతే.. భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.తక్కువ టైంలో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చు. ఎంతమంది ఏజెంట్లని చేర్పిస్తే అన్ని రివార్డులు, పాయింట్లు, రిఫర్ చేస్తే బోనస్‌లు వస్తాయని ఆశ చూపే దందాలు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోయాయ్. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ఈ దేశంలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు మళ్లీ పెరుగుతున్నాయ్. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ కేర్ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ, నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్, ఎలక్ట్రిక్ బైకుల అమ్మకాల పేరిట అడ్డంగా మోసం చేస్తున్నారు. పిరమిడ్ మోడల్ తరహా మోసాలు చేసే కేటుగాళ్లంతా.. ఇప్పుడిదే పనిలో ఉన్నారు. తమ దగ్గర ప్రొడక్టులు కొని మార్కెట్‌లో విక్రయిస్తే.. భారీ లాభాలు వస్తాయని చెప్పి.. జనం ఆశల్ని, అమాయకత్వాన్ని క్యాష్ చేసుకునే ఏజెంట్లు ఎందరో ఉన్నారు.వి-కెన్, ఆమ్‌వే, క్యూ నెట్, వెస్టీజ్, హెర్బల్ లైఫ్, సంకల్ప్ మార్ట్, ఆఐజి టెక్నాలజీస్, ఫ్రైడే అఫ్ కన్సల్టెన్సీస్.. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాంతాడంత ఉంటుంది. ఈ జాబితాలోనే ఇప్పుడు చేసింది ఏడీఎంఎస్ వ-బైక్స్.. ప్రతిసారీ కంపెనీ పేరు మారుతుంది. దాని బిజినెస్ మారుతుంది. అందులోని స్కీమ్ మారుతుంది కానీ.. స్కామ్ మాత్రం మారదు. అదే స్క్రిప్ట్, అదే సినిమా. అందులో క్యారెక్టర్స్ మారతాయి కానీ.. మోడల్ మారదు. లైఫ్‌లో సక్సెస్ అయ్యేందుకు.. దీనిని మించిన అవకాశం మరొకటి లేదు.. రాదు అని కథలు చెబుతారు. మిమ్మల్ని మోటివేట్ చేస్తారు. బ్రెయిన్ వాష్ చేస్తారు.వాళ్ల దారిలోకి తెచ్చుకుంటారు. మనల్ని మోసం చేయడమే కాదు.. మన చేత మరో నలుగురైదుగురిని మోసం చేయమని చెబుతారు. డబ్బుల మీదున్న ఆశతో.. ఎంతో మంది అమాయకులు ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల ఏజెంట్లు చెప్పింది విని మోసపోతున్నారు. వాళ్లు చెప్పినట్లుగా చేస్తూ.. మిగతా వాళ్లు కూడా నష్టపోయేందుకు కారకులవుతున్నారు. ఇలా.. వందల కోట్లలో వసూలు చేసి.. బోర్డు తిప్పేసిన కంపెనీల లిస్టు చాలానే ఉంది. ఈజీగా మనీ వస్తుందని ఆశపడితే.. తర్వాత నష్టపోవాల్సిందే మీరేనని మార్కెట్ నిపుణులు, పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోడల్‌లో.. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన స్కామే.. ఏడీఎంఎస్ ఈ-బైక్స్. బైక్‌ల పేరుతో వ్యాపారం మొదలుపెట్టిన కంపెనీ.. ఆ బైక్‌లు అమ్మకుండా.. చైన్ మార్కెటింగ్ వ్యాపారం చేస్తోంది. రిజిస్ట్రేషన్, మెంబర్‌షిప్, ఐడీ జనరేషన్ అని చెబుతూ.. జనాల నుంచి డబ్బులు వసూలు చేసి.. వారినే మార్కెటింగ్ ఏజెంట్లుగా మార్చేస్తోంది. జనం డబ్బుతో.. వాళ్లు వ్యాపారం చేస్తూ.. వేల కోట్లు వెనకేస్తున్నారు. కొద్దో గొప్ప డబ్బులకు ఆశపడి.. ఈ స్కీమ్‌లో ఏజెంట్లుగా చేరుతున్న వాళ్లెందరో ఉన్నారు.ఎప్పుడైతే.. సైబర్ మోసాలపై జనంలో అవగాహన పెరగడం మొదలైందో.. కేటుగాళ్లంతా ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌పై కన్నేశారు. చైన్ బిజినెస్ పేరుతో.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా ప్రకటనలు గుప్పించి.. అమాయకులను మోసగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీములు నడిపే కేటుగాళ్లలో.. చాలా మంది మంది విదేశాల్లోనే ఉండి ఈ పిరమిడ్ రాకెట్ నడుపుతుంటారు. భారీ లభాలతో పాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట.. ఏజెంట్ల ద్వారా అమాయకులకు వల వేస్తున్నారు.ఈ మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలన్నీ.. స్టాలిన్ సినిమా తరహాలోనే ఉంటాయ్. నువ్వో ముగ్గురికి సాయం చెయ్.. ఆ ముగ్గురిని మరో ముగ్గురి చొప్పున సాయం చేయమని చెప్పండి లాగే ఉంటుంది వ్యవహారం. ఇలా చైన్ సిస్టమ్ ద్వారా డబ్బులు కట్టించుకోవడం, పెద్ద మొత్తంలో జమ అయ్యాక జెండా పీకేయడం ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నదే! ఇప్పుడు.. ఈ-బైక్స్ పేరుతో ఏడీఎంఎస్ చేస్తున్నది కూడా ఇదే దందా. కొన్ని కంపెనీలు తమ దగ్గర ప్రొడక్ట్స్ కొని.. మార్కెట్‌లో సేల్ చేసుకోమని చెబుతాయ్. ఇంకొన్ని.. కచ్చితంగా ప్రతి నెలా తమ ఉత్పత్తుల్ని కొనాల్సిందే అంటాయ్. తర్వాత.. మిగతా వాళ్లని కూడా చేర్పించమని చెబుతాయ్. కానీ.. ఏడీఎంస్ అలా కాదు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయ్. ఈ కంపెనీలు.. తమ డైట్ సప్లిమెంట్ల నుంచి క్లీనింగ్ ప్రొడక్ట్స్ వరకు ఏవైనా జనం భారీగా కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తాయ్. ఆ తర్వాత వీటిని సేల్ చేయడం ద్వారా ప్రజలు ఆదాయాన్ని సంపాదించే వీలుందని చెబుతాయి. నిజానికి ఇలాంటి కొన్ని స్కీమ్‌లలో భారీగా ఏజెంట్లను నియమించుకోవడం ద్వారా కంపెనీలు డబ్బులు సంపాదిస్తూ ఉంటాయ్. కింది స్థాయిలో జనం పెట్టే డబ్బు ద్వారానే.. పైస్థాయిలో ఉండేవారికి లాభాలు వస్తుంటాయ్.అయితే.. అతి తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే.. కచ్చితంగా అది మోసమేనని గ్రహించాలి. లేకపోతే.. మిమ్మల్ని ఆ స్కామ్‌లోకి దించి.. మీ డబ్బులు కొల్లగొడతారు. అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. ఈ చైన్ మార్కెటింగ్‌లో.. ముందు చేరిన వారికే లాభాలు వస్తాయి. ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. అందువల్ల.. ఇలాంటి నెట్‌వర్క్‌ల్లో ఎవరూ చేరొద్దు. ఆ కంపెనీలు పెట్టే మీటింగ్‌లకు కూడా వెళ్లొద్దు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. పిరమిడ్ విధానంలో చేసే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్‌ల్లో.. మొదట జాయిన్ అయిన వారికే డబ్బులొస్తాయని చెబుతున్నారు. కొన్నాళ్ల తర్వాత.. చివరికి జాయిన్ అయినవారు పెద్ద ఎత్తున నష్టపోతారని హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు వారం స్కీములు, నెలవారీ లాటరీలు అంటూ మోసం చేసేవారు. మాయమాటలు చెప్పి డబ్బులు కట్టించుకునేవారు. తర్వాత.. పెద్ద మొత్తంలో జమవగానే ఆ సొమ్ముతో ఉడాయించేవారు. ఇప్పుడు.. రోజులు మారాయ్. టెక్నాలజీ పెరిగింది. అంతా హైలెవెల్ మార్కెటింగ్ మోసాల ట్రెండ్ నడుస్తోంది. తక్కువ పెట్టుబడి.. ఎక్కువ సంపాదన! కూర్చున్న చోటే.. కాసుల వర్షం! లాంటి ఏదో ఒక స్కీమ్ పేరుతో.. భారీ స్కామ్‌లకు పాల్పడుతున్నారు కేటుగాళు .. అందువల్ల.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ బిజినెస్‌ల జోలికి వెళ్లొద్దని నిపుణులు సూచిస్తున్నారుఇలా నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఈ విధమైన స్కీమ్‌లకు వ్యతిరేకంగా ఎన్నో చట్టాలున్నాయ్. ప్రధానంగా.. సెమీ అర్బన్, రూరల్ ఏరియాల్లోని ప్రజల్ని ఆకర్షించి ఈ స్కీముల్లో జాయిన్ చేస్తున్నారు. హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌లో మీటింగ్స్ ఏర్పాటు చేసి.. వీటి గురించి చెబుతుంటారు. ఇలాంటి స్కీముల్లో ఎవరూ చేరొద్దు. ఒకవేళ మీ దగ్గరలో ఇలాంటి మీటింగులు జరిగితే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

# ఇప్పటివరకు బాబు ఇచ్చింది...

వారి నుంచి సమాధానం రావడం లేదు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికి బాండ్లు కూడా పంచారు. ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది మాత్రం బోడి సున్నా" అని జగన్ ఆరోపించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అన్నారని, రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని జగన్ తెలిపారు. అలాగే ఏపీసీఓఎస్ ద్వారా 96,000 మందికి ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ విలీనం ద్వారా 58,000 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం 6.31 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జాబ్స్ ఇచ్చామని మాజీ సీఎం వివరించారు.

**ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువ: పవన్ పై జగన్ కామెంట్స్**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని, ఆయనకు వచ్చిన సీట్లకు జర్మనీలోనే ప్రతిపక్ష హోదా వస్తుందన్న పవన్ కామెంట్స్‌ను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన జగన్... "ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువ. ఆయన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచారు" అంటూ ఎద్దేవా చేశారు. ఇక వైసీపీ హయాంలో చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఇచ్చామని జగన్ తెలిపారు. తమ పార్టీ నేతలు 10 మంది టీడీపీ ఎమ్మెల్యేలను లాగేద్దాం అన్నారని, అయితే అందుకు తాను వ్యతిరేకించి చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఇచ్చానని ఆయన తెలిపారు. ఇంతమంది సభ్యులుంటేనే ప్రతిపక్ష హోదా అనేది ఎక్కడా లేదని జగన్ పేర్కొన్నారు.

# ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే...

పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ.. రంగనాయక సాగర్‌లోకి కాలేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు.

**గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం..**

గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఎస్సారె-స్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశాం. కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 23 కిలోమీటర్ల టన్నెల్స్ బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి. మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డ పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కేసీఆర్ మీద కోపంతోనే, బీఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాలేశ్వరం పంట కాదా? కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా.. చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు అని హరీశ్‌రావు సూచించారు.

# ఓ పార్టీ సభ్యులు అసెంబ్లీ....

చేస్తోంది. సభాపతి తీసుకున్న నిర్ణయం (రూలింగ్) పూర్తిగా సమంజసమైంది. సభా హక్కుల కమిటీ దీనిపై లోతుగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రాభివృద్ధికి ఆ పార్టీ కూడా సహకరించాలి, లేకపోతే ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరిస్తున్నాం. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక విధ్వంసం నుండి బయటికి వచ్చి ఆంధ్రప్రదేశ్ ను మరోసారి అభివృద్ధి పథంలో నడిపించాలంటే అందరం కలిసికట్టుగా పనిచేయాలి" అని పేర్కొన్నారు.


**నువ్వు కోడికత్తికి ఎక్కువ గొడ్డలికి తక్కువ అని మేం అనలేమా?**

11 సీట్లు వచ్చిన వాళ్లకు కూడా ప్రతిపక్ష హోదా కావాలంటే జగన్ జర్మనీ వెళ్లడం బెటర్ అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం... పవన్ కార్పొరేటర్ కు తక్కువ, ఎమ్మెల్యేకి ఎక్కువ అని జగన్ ఇవాళ వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, జగన్ కామెంట్స్ పై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. క్రిమినల్ మైండ్ తో వ్యాఖ్యలు చేసినట్టుగా ఉందని విమర్శించారు. ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెట్టి మరీ పవన్ కల్యాణ్ ను విమర్శించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. "నువ్వు కోడికత్తికి ఎక్కువ... గొడ్డలికి తక్కువ అని మేం అనలేమా? ఏ విధంగా బాబాయ్ హత్య జరిగిందో అందరికీ తెలుసు కదా! నోరుంది కదా అని వ్యాఖ్యలు చేయడం పద్ధతి కాదు" అంటూ నాదెండ్ల ధ్వజమెత్తారు.

**ఇక జగన్ ను వర్క్ ఫ్రమ్ బెంగళూరు ఎమ్మెల్యే అంటూ నాదెండ్ల ఎద్దేవా చేశారు.**

"సాధారణంగా ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈయన మాత్రం శాసనసభకు రాడు... తరచుగా బెంగళూరుకు వెళుతుంటాడు. మీరు ఏ విధంగా ప్రజా సమస్యలపై నిలబడతారో చెప్పండి. ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు... ఆ నిర్ణయాన్ని మీరు గౌరవించాలి కదా" అంటూ నాదెండ్ల వ్యాఖ్యానించారు.

# వరంగల్ కాంగ్రెస్ లో కుమ్ములాటలు



వరంగల్ : రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే.. అయితే అక్కడ పరిస్థితి డిఫరెంట్‌గా కనిపిస్తోంది. తలతిక్క వేషాలు వేస్తే ఊరుకునేది లేదు. నా అనుచరులను డిస్టర్బ్ చేస్తే సహించేది లేదు.. ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్. ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇంతకీ ఈ మాస్ వార్నింగ్ ఇచ్చిందెవరు..? ఆయనకు ఎందుకని అంత కోపం వచ్చింది?ఓరుగల్లు రాజకీయాలలో ప్రత్యర్థి పార్టీల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాలు సహజం. కానీ ఓ ఎమ్మెల్యే మాత్రం తన సొంత పార్టీ నాయకునికి బహిరంగంగా వార్నింగ్ ఇచ్చి పొలిటికల్ సర్కిల్స్ లో హీట్ పెంచారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. కీలక సంస్థల ప్రధాన కార్యాలయాలు , వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ పశ్చిమ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆశావహులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 15 మంది నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. హనుమకొండ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డిల మధ్య టికెట్ పోరు రసవత్తరంగా సాగింది. వరంగల్ పశ్చిమలో తనకు టికెట్ ఇవ్వకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బహిరంగంగానే జంగా రాఘవరెడ్డి తన అసంతృప్తి వెళ్ళగక్కారు.అయితే చివరకు అధిష్టానం జంగా రాఘవరెడ్డిని కాదని నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. డీసీసీ పదవి విషయంలోనూ గతంనుండే జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి ల మధ్య వర్గ పోరు నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో నాయిని రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జంగా రాఘవరెడ్డి సైలెంట్ అయ్యారు. పార్టీకి డామేజ్ జరగద్దని భావించిన అధిష్టానం జంగా రాఘవ రెడ్డికి పామ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ నామినేటెడ్ పదవి కట్టబెట్టింది.ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి అనుచరులు గత కొద్ది రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా పార్టీకి నష్టం కలిగేలా ప్రచారం సాగిస్తున్నారట. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారట. గత పది ఏళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేకున్నా అందరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీకి సేవ చేశారని మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారట. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కారణంగా జంగాకు టికెట్ ఇవ్వలేదని మరోసారి అవకాశం ఇస్తామని హైకమాండ్ బుజ్జగించిందని..అందుకే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ సేవల గ్రూపులో ప్రచారం చేస్తున్నారట.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రచారం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ కేడర్ను రెండు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాయని అనుచరు? చెప్పుకుంటున్నారు. జంగాకి ఎమ్మెల్సీ పదవి వస్తే మళ్లీ కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోతుంది అని ఇద్దరి మధ్య ఆధిపత్య పోరులో పార్టీ మనుగడకే మోసం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.గత ఎన్నికలకు ముందు సైతం జంగా రాఘవరెడ్డి టిఆర్ఎస్ నేతలకు అమ్ముడుపోయారని కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నించారని నాయని రాజేందర్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సైతం సొంత పార్టీ అభ్యర్థి అయిన నాయిని రాజేందర్ రెడ్డి ఓటమి కోసం టిఆర్ఎస్ అభ్యర్థితో చేతులు కలిపాడని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే పార్టీని సర్వనాశనం చేస్తాడని జంగా రాఘవరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.కాజీపేట పరిధిలోని కొంతమంది నాయకులు జంగా రాఘవరెడ్డి అనుకూలంగా ప్రచారం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న నాయని తీవ్రంగా ఫైర్ అయ్యారు. టిఆర్ఎస్ తో చేతులు కలిపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ కేడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని జంగా రాఘవరెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. అంతేకాకుండా తనకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై తన వెనుక గోతులు తీస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ కబ్జాలు, సెటిల్మెంట్లు లేకుండా ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో తిరిగి దందాలు మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని.. ఇలా చేస్తే సహించేది లేదని జంగా రాఘవరెడ్డి అనుచరులకు బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు.మొత్తమ్మీద ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి మధ్యలోని వర్గపోరు, ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బహిరంగంగా జంగా రాఘవరెడ్డి, అతని అనుచరులకు వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరగబోతుందోననే ఉత్కంఠ మొదలైంది. స్థానిక సంస్థలు సమీపిస్తున్న వేళ ఇద్దరి మధ్య వర్గ పోరు ఎక్కడికి దారితీస్తుందోననే చర్చ నడుస్తోంది.

# ఐదేళ్లు అధికారం ఇస్తే...

ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం...

యంత్రాలు లేవు, పంటల బీమా చెల్లింపులు లేవని దుయ్యబట్టారు. తాము రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. శాసనమండలిలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ అవినీతి జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించడానికి ఒక ఇండిపెండెంట్ కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

# భూములు అమ్మితే కానీ...



రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు.

**అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..**

తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్.

**కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..**

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పడావు పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

**లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..**

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు. ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి.. నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

# తనను తల్లి, చెల్లి కూడా...



జగన్ లాగే ఉంటుందని అన్నారు. అసలు పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, అధికారం కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని లోకేశ్ విమర్శించారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయట అని మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదు అన్నది ప్రజలే నిర్ణయించారు... ఈ విషయం జగన్ కు ఎందుకు అర్థం కావట్లేదు? అని లోకేశ్ ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి జగన్ సీఎంను కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించడంలేదు అని వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఎందుకు వచ్చాయో జగన్ ఓసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని అన్నారు.

# కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05: కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో గిరిజకు గౌరవ సత్కారం పౌర హక్కులపై అవగా హన పెంపుదలపై చర్చ తిరుపతి, మార్చి 05: మార్చి 08మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత, హక్కులు, సమానత్వం వంటి అంశాలపై చర్చించడంతో పాటు, మహిళా సభ్యురాలు గిరిజకు విశేష సేవలకు గుర్తింపుగా సత్కారం అందజేశారు. మహిళల హక్కుల పరిరక్షణకు కౌన్సిల్ కృషి ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్తలు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. కౌన్సిల్ ప్రతినిధి మాట్లాడుతూ, "మహిళల హక్కులను కాపాడటమే కాదు, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు సమాజమంతా కృషి చేయాలి. ప్రతి ఒక్కరూ పౌర హక్కులు బాధ్యతల గురించి అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరం" అని తెలిపారు. గిరిజకు ఘన సత్కారం మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్న గిరిజ సేవలను గుర్తించి ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా సత్కరించారు. ఆమె మాట్లాడుతూ, "మహిళల సాధికారత ఒక్కరికే పని కాదు, ఇది సమాజం మొత్తం భాగస్వామ్యం కావలసిన అంశం. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి స్ఫూర్తి, ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉంది" అని సూచించారు. పౌర హక్కులు – బాధ్యతలపై అవగాహన ఈ కార్యక్రమంలో పౌర హక్కుల ప్రాముఖ్యత, ప్రజలకు ఉన్న బాధ్యతలు, మహిళల భద్రత వంటి అంశాలపై చర్చించబడింది. న్యాయ నిపుణులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజలకు తమ హక్కుల గురించి అవగాహన కల్పించడంతో పాటు, బాధ్యతలను మరవకూడదని సూచించారు.మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరి తోడ్పాటు అవసరం సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని స్పష్టం చేసిన పలువురు నాయకులు, చింతనకర్తలు, ప్రభుత్వ విధానాల్లో మహిళల హక్కులకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.టి.ఐ, ఏ సి టి. 2005 బోర్డుల ఏర్పాటు, రికార్డు ఇన్స్పెక్షన్, పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరా ల ఏర్పాటు, పౌర హక్కులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాల్లో కే గిరిజ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సభ్యులకు హాజరైన వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా సాధికారత, పౌర హక్కులపై మరింత చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సీసీఆర్ కో ఆర్డినేటర్ మార్గబంధు లోకేష్,స్టేట్ లీగల్ కమిటీ మెంబెర్ పి మార్కండేయరెడ్డి,స్టేట్ సెక్రటరీ గుత్తి త్యాగరాజు పాల్గొని,సీసీఆర్ జిల్లా సెక్రటరీ గిరిజను ఘనంగా సత్కరించారు.



## ప్రత్యేక ప్రతిభావంతులు ....
## అన్ని రంగాల్లో ముందుండాలి
### ప్రత్యేక ప్రతిభావంతులు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 05: (వికలాంగులు) సకలాంగులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ తెలియజేశారు. వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు రామమోహన్ రెడ్డి, చిన్న రెడ్డప్ప, సుభహాన్ ల కోఆర్డినేషన్లో వి హెచ్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ సాయి సమీక్ష సమావేశం ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మహా జననేత మంద కృష్ణ మాదిగ ప్రత్యేక ప్రతిభా వంతుల కోసం కుల మతాలకతీ తంగా అన్ని వర్గాలను కూడగట్టుకుని వారి హక్కుల కోసం పింఛన్ కోసం గతంలో అలుపెరుగని ఉద్యమాలు చేసి వారికి ప్రత్యేక స్నానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అందించే పించను పెంపుకు కృషి చేశారని అన్నగారి అడుగుజాడల్లో మరిన్ని ఉద్య మాలు చేసి ఇటువంటి ప్రతిభావంతులకు అండగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలుస్తుం దని భరోసా ఇచ్చారు.వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పదిమంది కోసం సామాజిక ఉద్య మాల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగ అని ఆయన స్ఫూర్తితో నేను పీలేరు నియోజకవర్గం లో అన్ని మండ లాల్లో పర్యటించి ఎమ్మార్పీఎస్ నాయకుల సహాయ సహకారాలతో పీలేరు నియోజ కవర్గం లోని ఆరు మండలాల్లో పర్యటిస్తూ వి హెచ్ పి ఎస్ నాయకుల సమస్యల పరిష్కార దిశగా ఉద్యమిస్తూ వి హెచ్ పి ఎస్ నూతన నాయకత్వాన్ని బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గతంలో 2007 సంవత్సరంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ పీలేరు నియోజకవర్గ పరిధి లో ఒంటెద్దు బండ్ల పైన ప్రత్యేక ప్రతిభావంతులతో కలిసి పీలేరు పట్టణ పురవీధులలో నిరసన ర్యాలీ తెలియజేసి మంద కృష్ణ మాది ఆధ్వర్యంలో నూత నంగా మరింత నాయకత్వాన్ని బలోపేతం చేసి పీలేరులో వికలాంగుల సమ స్యల పరిష్కార దిశగా పయనిస్తూ నూతన నాయకత్వాన్ని బలోపేతం చేసి రాష్ట్రంలో నే పీలేరు నాయక త్వాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దామని తెలియజేశారు ఈ కార్య క్రమంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు ఈపూరి వెంకటరమణ, ఎంఆర్పిఎస్ పీలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ అమ రాల వెంకటరమణ, విహెచ్పిఎస్ నాయ కులు భాస్కర, అమర్నాథ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, నరసింహులు, రవీందర్ రెడ్డి, ఖాదర్ బాషా, కనకమ్మ, నీరజ, ఎంఆర్పిఎస్ పీలేరు మండలం ఇన్చార్జ్ కిరణ్ కుమార్, కె.వి పల్లి మండలం ఇన్చార్జి రాము,యువ నాయకులు నరసింహ,రాజేష్, అన్నవరం, రాము,గంగాధర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చినారు....

## సిమెంట్ కాంక్రీట్ వేసి దుమ్ము నుండి ప్రయాణికులను (ఆరోగ్యాన్ని) కాపాడండి.



వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ,మార్చి 05: వీకోట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ అటు పలమనేరు రోడ్డు ఇటు నాయకులు రోడ్డు మధ్యలో గల ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం అంతా గత 20 సంవత్సరాల నుండి సిమెంట్ కాంక్రీట్ కు నోచుకోక మోకాళ్ళ లోతు గుంతలతో భయంకరమైన దుమ్ము ధూళితో నిత్యం ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నటువంటి బస్టాండ్ ను ఇటీవలే ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని బస్టాండ్ ప్రాంగణంలోని గుంతలను జల్లి మట్టితో పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేసి ఆ పనులు అక్కడి వరకు నిలిపినారు, కానీ.... నిత్యం కుప్పం నుండి తిరుపతి , విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, మద్రాసు తదితర నగరాలకు అనేక బస్సులు వెళ్లి వస్తూ ఉంటాయి మరియు ఒక్క రోజుకి వందల మంది ప్రయాణికులు వీకోట ఆర్టీసీ బస్టాండ్ కి ప్రయాణార్థం వస్తూ ఉంటారు. బస్సులు వచ్చే ఆగినప్పుడు బస్సు బయలుదేరినప్పుడు విపరీతమైన దుమ్ము లేచి ప్రయాణికుల ఆరోగ్యాలతో ఆడుకోవడమే కాకుండా ప్రయాణికులు ఎంతో అపురూపంగా ధరించుకొని వచ్చే దుస్తులపై బస్టాండ్ లోని దుమ్ము విపరీతంగా అంటుకోవడం వల్ల ప్రయాణికులు అసహనానికి గురవుతున్నడం ప్రయాణికుల వంతు అవుతున్నది, బస్టాండ్ లోనికి వచ్చిన ప్రతి ప్రయాణికులు ఇంత మంచి ప్రభుత్వం వచ్చినా, వీకోట బస్టాండ్ దుకాణ సముదాయం ద్వారా ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్న... ఈ బస్టాండ్ ను దుమ్ము...దులి... లేని బస్టాండ్ గా తీర్చిదిద్దలేరా అని చర్చించుకోవడం ప్రయాణికుల వంతు అవుతున్నది. కావున రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు వెంటనే చొరవ తీసుకొని బస్టాండ్ ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు కూర్చోవడానికి నిల్చుకోవడానికి అవసరమైనటువంటి చిట్టింగ్ బెంచీలు ఏర్పాటు చేయించి, నీడనిచ్చే వృక్షాలను నాటి ప్రయాణికులకు సహకరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుక



శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 05: పారిశ్రామిక కార్మికుల భద్రత ఆవశ్యకతను గుర్తిస్తూ, శ్రీసిటీలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకను జరుపుకున్నారు. ఇందులో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల సిబ్బందితో పాటు సమీప పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ట్రేడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ భద్రతా జెండాను ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలకు భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై అవగాహన కల్పించడమే జాతీయ భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తగు జాగ్రత్తలతో అన్ని స్థాయిలలో భద్రతను ఖచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధి సాధనలో భద్రతకు మొదటి స్థానం దక్కుతుందన్న ఆయన, కార్మికులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడంతో పాటు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని సూచించారు. ఈ ఏడాది జాతీయ భద్రతా మండలి నినాదం 'వికసిత్ భారత్‌కు భద్రత, సంక్షేమం అత్యంత కీలకం' అని తన సందేశంలో పేర్కొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి భాగస్వామ్యులందరూ సహకరించాలని కోరారు.శ్రీసిటీ సెక్యూరిటీ %ఁ% విజిలెన్స్ సీనియర్ మేనేజర్ వై.రమేష్ విద్యార్థు లనుద్దేశించి రోడ్డు భద్రత గురించి ప్రసంగించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు శ్రీసిటీ అధికారులు సతీష్ కామత్, వై.రమేష్, మహమ్మద్ అలీ బహుమతులు అందచేశారు. వారం రోజుల కార్యక్రమాల ను శ్రీసిటీ సేఫ్టీ మేనేజర్ కె.నరేంద్రబాబు పర్యవేక్షించారు.

# ఉపాధి అవకాశాలకు అనుగుణమైన ప్రాంతం వీకోట...

## సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మండలంలోని మహిళలు.

వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 05: వీకోట మండలం మరియు వి కోట పట్టణం మూడు రాష్ట్రాల కూడలిలో దినదిన అభివృద్ధిలో ప్రవర్త మానం చెందుతున్న ప్రాంతం కాబట్టి , వీ కోటలోని పీఎంఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించినారు.ఈ ప్రాంతంలో మహిళల కు ఉపాధి క్రింద అనేక అవకాశాలను కల్పించడానికి ఉపాధి హామీ అధికారులు మరియు వివిధ కంపెనీలు ముందుకు వస్తున్న నేపథ్యంలో ఈ మండలం ఈ ప్రాంతంలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగంపరచుకొని అవకాశాలని అందిపుచ్చుకొని అభివృద్ధి దిశగా పయనించాలని మరియు కుటుంబానికి మహిళలు చేయూతగా నిలవాలని కంపెనీ ప్రతినిధులు మహిళలకు ఉపదేశించినారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ మాన్ ఎక్స్పోర్ట్ కంపెనీ ప్రతినిధులు మరియు మండలం లోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎయం రంగనాథ్ పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాయుడు మాజీ జడ్పిటిసి కమలా చౌడప్ప రాంబాబు వీకోట మండల వెలుగు సిబ్బంది మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశానికి విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టినటువంటి గొప్ప కార్యక్రమంలో మహిళలకు అందిస్తున్న ఉపాధి హామీ పథకం చాలా గొప్పదని కావున ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి మహిళ సద్వినియోగం పరుచుకొని ఆర్థికంగా, పారిశ్రామికంగా ఎదగాలని తెలియజేసినారు.




# నియోజకవర్గ అభివృద్ధి శాసనసభ్యులు....
# నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తోనే సాధ్యం.


### తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05:(అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరిలో ఉన్న జేఎన్టీయూ కళాశాల ను యూనివర్సిటీగా మార్చాలని ప్రస్తావిం చడం శుభ పరిణామమని అవకాశం వచ్చినప్పుడల్లా అసెంబ్లీలో తన వాణి, బాణిని వినిపించి,నియోజకవర్గ అభివృ ద్ధికి అహర్నిశలు ముందుకు తీసుకొ వెళుతూ విద్యారంగాన్ని పెద్దపీట వేయడం, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజక వర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తోనే సాధ్యమని పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో 650 కోట్లు వ్యయంతో కలికి రిలో జేఎన్టీయూ కళాశాల నిర్మించడంలో ప్రధాన పాత్ర నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దేనని ఉమ్మడి చిత్తూరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,మదనపల్లి జిల్లా చేయడానికి ప్రధాన పాత్ర వహించి పెద్ద ఎత్తున పోరాటం చెసి చంద్ర బాబు నాయుడు,నారా లోకేష్ దృష్టికి తీసుకు వచ్చారని,రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉన్న నియోజకవర్గాల సమీక్ష సమావేశం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మూడు రోజులపాటు కలికిరిలో జరపడం, నియో జవర్గంలో యువనేత నారా లోకేష్ చేప ట్టిన యువగళం పాదయాత్ర విజయ వంతం చేశారని ఈ రెండు కార్యక్రమాలు పీలేరు నియోజకవర్గం లో చేపట్టడం అప్పట్లోనే సంచలనంగా మారాయని ఆయన గుర్తు చేశారు.

# పలమనేరు పట్టణం గంట వూరి వద్ద గల ప్రత్యేక శనేశ్వర ఆలయంలో.....

## నూతన విగ్రహాల ప్రతిష్ట



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి05: శ్రీ మృణాళిని సమేత అమృత మృత్యుం జయ శర్వ సోమ స్కంద మూర్తి అలాగే సతీ సమేత సూర్యనారాయణ స్వామి, అలాగే నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా నూతన విగ్రహాలకు 36 రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో అభిషేకాల ను నిర్వహించి నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేశారు.ఈ ప్రతిష్టా కార్యక్రమాలు స్థలదాత చైర్మన్ మరియు వంశ పారపర్య ధర్మకర్త రవీంద్ర శెట్టి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు ఈ ప్రతిష్టా కార్యక్రమంలో నిర్వహి స్తున్నారు.బుధవారం ఉదయం మహా కుమాభిషేకాన్ని నిర్వహిస్తున్నారు.

## సమస్యలు పరిష్కార వేదిక ....

# ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ తాసిల్దార్



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 05: అన్నమయ్య జిల్లా పీలేరు కలకడ మండలం లో తహసిల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్%ఁ% మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ గత సమావేశంలో తోటిపల్లి ఎస్సీ కాలనీ నందు కరెంట్ లైన్ క్రిందకు ఉండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కమిటీ సభ్యులు తెలియజేసిన ఇంతవరకు ట్రాన్స్కో అధికారులు పరిష్కరించకుండా కాలయాపన చేయడం చాలా బాధాకర విషయం అని ట్రాన్స్కో అధికారులు తీరుపై మండిపడ్డారు. దండు బీడు ఇందిరమ్మ కాలనీ లో అంగన్వాడి కేంద్రానికి, ప్రైమరీ స్కూల్ కు ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కబ్జా చేశారని కావున ఆ స్థలాన్ని కబ్జాదారుడు నుంచి స్వాధీనం చేసుకోవాలని అదేవిధంగా మండలంలోని ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు స్మశానవాటికలకు స్థలం కేటాయించి సర్వే స్కెచ్ వేసి ఈసారి జరిగే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలోపు రెవెన్యూ రికార్డులో పొందుపరచాలని సంబంధిత అధికారులకు కోరారు. కలకడ మండల కేంద్రంలో పశు వైద్యశాలకు వెళ్లే దారిని ఒక ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించారని కావున సర్వే చేసి హాస్పిటల్ కి వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎస్సీ సంఘాల నాయకులు పాలకుంట నరసింహులు, రెడ్డి కిరణ్ లుమాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కాటన్ టబ్బులు ఏర్పాటుచేసి ఎస్సీ ఎస్టీ రైతులకు గడ్డి పెంచుకున్నందుకు డబ్బులు మంజూరు చేయాలని, పాపి రెడ్డిగారి పల్లి ప్రభుత్వ హాస్పిటల్ పక్కన ఎస్సీ కాలనీకి వెళ్ళుటకు దారి సరిగ్గా లేనందున సీసీ రోడ్డు వేయాలని, కలకడ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, సంబంధిత అధికారులను కోరారు. అనంతరం తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం లో మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలిపిన సమస్యలను ఈసారి సమావేశంలోగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలుపుతూ ప్రతినెల క్రమం తప్పకుండా పౌరుహక్కుల దినోత్సవం జరిపి ఎస్సీ ,ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగముని, పి ఆర్ ఏఈ సాగర్, ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ నాయక్ ఎస్సీ సంఘాల నాయకులు జీవి. రమణ, రజిని ,దామోదరం, ముదివేటి శ్రీనివాసులు, వంగిమల్ల మల్లికార్జున నటరాజ్ , లోకేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథం భార్య మృతి చెందింది

### అమె మృతి దేహనికి నివాళి అర్పించిన మండల టిడిపి మాజీ అధ్యక్షులు

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి హరిజనవాడ గ్రామంలో కొత్తపల్లి జగన్నాథం భార్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది అమె మృతి దేహనికి నివాళి అర్పించిన మండల టిడిపి మాజీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జి పి.మోహన్ మురళి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి.చంగలపండురెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు బోడి రెడ్డి రామకృష్ణారెడ్డి,యునిట్ ఇన్చార్జి తాతిరెడ్డి.శ్రీరాముల రెడ్డి,మాజీ సర్పంచి బోడిరెడ్డి.హనుమంతరెడ్డి, స్థానిక సర్పంచి శశికళ ఆనందరెడ్డి, యువ నాయకుడు తిరుమలరెడ్డి,గొడుగుచింత మోహన్ ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పిం చడం జరిగినది.



# అపాచీ కార్మికులకు హెల్మెట్ తప్పనిసరి

## హెల్మెట్ లేనిదే నో ఎంట్రీ

వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05: ఏపీఐఐసీ పరిధిలో ఉన్న అపాచీ కంపెనీలోని కార్మికులు 17 వ తేదీ నుండి క్రమం తప్పకుండా హెల్మెట్ ధరించి కంపెనీకి రావాలని హెచ్ఆర్ మేనేజ్మెంట్ తెలియజేశారు. పని కన్నా ప్రాణం మిన్న, అనే విషయాన్ని ప్రతి ఒక్క కార్మికుడు తెలుసుకొని, ఇంటి నుండి బయలుదేరే ముందే ఆలోచించి మనల్ని నమ్ముకుని ఒక కుటుంబం ఉందని మర్చిపోకుండా హెల్మెట్ ధరించి అపాచీ కంపెనీ రావాలని తెలియజేశారు.



## ఉత్తమ పట్టణంగా కుప్పం

### రూపు రేఖలు మారనున్న మున్సిపాలిటీ

### కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 05: ఉత్తమ పట్టణముగా కుప్పం మునిసిపాలిటీ ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్ట నున్నామని కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మరమ్మత్ అన్నారు. కుప్పంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కుప్పం విజెన్ డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రారంభించామన్నారు. మోడల్ టౌన్ గా కుప్పంలో జూలైలోగా పూర్తి చేస్తామన్నారు. పలమనేరు క్రిష్ణగిరి జాతీయ రహదారి ఫోర్ లైన్ల రోడ్ల విస్తరణ, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా గృహ నిర్మాణం లాంటి నిర్మాణాత్మకమైన పనులు చేపట్టామన్నారు. మదర్ డైరీ కి స్థలం ఇచ్చామని, 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సైకిల్ ద్వారా మహిళలు 400 మందికి సబ్సిడీ రూపంలో అందిస్తున్నామన్నారు. కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటు చేస్తామని, హంద్రీనీవా సుజల స్రవంతి పనులు ప్రారంభించారని మరో ఐదు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని రోడ్ల పనుల కోసం రూ 53 కోట్లు మంజూరు అయిందని తెలిపారు. మార్చి 11న జాబ్ మేళా నిర్వహించ నిర్వహించనున్నామన్నారు. వివిధ కంపెనీల ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కుప్పం టూరిజం అభివృద్ధి, క్రీడా కాంప్లెక్స్, స్మశానం, కమాండ్ కంట్రోల్, 15 రోజుల్లో టెండర్లు మాస్టర్ ప్లాన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కుప్పంలో కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు కడ అధికారి వికాస్ మరమ్మత్ వివరించారు.

## అరకు నుంచి అమెరికాకు కాఫీ

విశాఖపట్టణం : అరకు కాఫీకి ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించింది. ఇది ఆదివాసీ రైతులకు ఎంతో మేలు చేయనుంది. ఆర్గానిక్ సర్టిఫికేషన్ ద్వారా అరకు కాఫీని యూరప్‌కు ఎగుమతి చేసే అవకాశం వచ్చింది. దీని ద్వారా దాదాపు 2600 మంది రైతులకు లబ్ధి జరగనుంది. అసలు అరకు కాఫీకి ఎందుకంత డిమాండ్.. ఆర్గానికి సర్టిఫికేషన్ అంటే ఏంటీ.. దాని వల్ల కలిగే లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.అరకు కాఫీని గిరిజన రైతులు సేంద్రియ ఎరువులు ఉపయోగించి పండిస్తారు. రసాయన మందులు వాడకుండా సహజ పద్ధతుల్లో పండించడం వల్ల ఇది మరింత రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉంటుంది. సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో సిల్వర్ ఓక్, మిరియాల చెట్ల మధ్య ఈ కాఫీ తోటలు పెరుగుతాయి. ఈ ప్రత్యేకమైన వాతావరణం వల్ల కాఫీ గింజలకు ఒక ప్రత్యేకమైన రుచి, సువాసన వస్తాయి. అరకులో అరబికా రకం కాఫీని పండిస్తారు. ఈ రకం కాఫీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందిఅరకు కాఫీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. దీని రుచి, నాణ్యతకు గాను అనేక అవార్డులు కూడా లభించాయి. అరకు కాఫీ సాగులో గిరిజన రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి శ్రమ, నైపుణ్యం వల్లనే ఈ కాఫీ అంత రుచికరంగా ఉంటుంది. అరకు లోయలో మహిళలు పండిస్తున్న కాఫీలో చక్కటి పరిమళం ఉందని గతంలో ఐరాస ప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. కాఫీ సాగు ద్వారా ఆర్థిక సామాజిక విప్లవాన్ని తీసుకురావడంలో అరకు మహిళల కీలక పాత్ర ఉందని, అరకు మహిళలు భారత నారీశక్తికి చిహ్నాలని ఐకాస ప్రతినిధులు కొనియాడారు. అరకు కాఫీ ప్రత్యేకమైన సుగంధ లక్షణాలు కలిగి రుచికి ప్రసిద్ధి చెందింది.ఆర్గానిక్ సర్టిఫికేషన్ వల్ల అరకు కాఫీకి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గుర్తింపు లభిస్తుంది. ఆర్గానిక్ సర్టిఫికేషన్ వల్ల యూరప్, అమెరికా వంటి దేశాలకు అరకు కాఫీని ఎగుమతి చేసే అవకాశం పెరుగుతుంది. ఆర్గానిక్ కాఫీకి సాధారణ కాఫీ కంటే ఎక్కువ ధర లభిస్తుంది. ఇది గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. ఆర్గానిక్ కాఫీలో రసాయన ఎరువులు, పురుగు మందులు ఉండవు. కాబట్టి ఇది ఆరోగ్యానికి మంచిది. ఆర్గానిక్ వ్యవసాయం పర్యావరణానికి హాని కలిగించదు. ఇది నేల, నీరు, గాలి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. ఆర్గానిక్ కాఫీ సాగు గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది.అరకు కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. కాఫీ తాగడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఈ కాఫీ తాగడం వల్ల టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాఫీ తాగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఇది శక్తిని పెంచుతుంది, అలసటను తగ్గిస్తుంది. అరకు కాఫీ ఆర్గానిక్ గుర్తింపు పొందడం వల్ల గిరిజన రైతులకు, పర్యావరణానికి, వినియోగదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

## సీనియర్లకు మొండి చేయి...

కాకినాడ : తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఆలోచన పూర్తిగా మారింది. పార్టీ పది కాలాల పాటు అధికారంలోకి రావాలంటే యువతకు అవకాశాలు ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. చట్ట సభల్లో ఏ పోస్టు ఖాళీ అయినప్పటికీ దానికి యువకులను ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో ఉంది. టీడీపీలో కష్టపడితే పదవులు వస్తాయన్న సంకేతాలను బలంగా పంపడానికే ఈ రకమైన నిర్ణయం పార్టీ హైకమాండ్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సీనియర్ నేతల సేవలను ఇప్పటి వరకూ వినియోగించుకున్నా వారిని పార్టీ సేవలకే ఉపయోగించుకోవాలని డిసైడ్ అయినట్లు సమాచారం. ఎలాంటి మొహమాటాలు లేకుండా సీనియర్లను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలని భావిస్తున్నారు. పార్టీ ఏర్పడి దాదాపు యాభై ఏళ్లు కావస్తుండటంతో సీనియర్ నేతలు టీడీపీలో పాతుకుపోయి ఉన్నారు. వారు మర్రిచెట్టులాగా తయారయ్యారన్న విమర్శలు క్యాడర్ నుంచి ఎదురవుతున్నాయి. వారు తప్పించి నియోజకవర్గాల్లోనూ, మరే పదవుల్లోనూ మరొకరికి స్థానం దక్కదన్న బలమైన అభిప్రాయం ద్వితీయ శ్రేణి నేతల్లో ఉంది. 2019 నుంచి 2024 వరకూ యువనేతలే ఎక్కువగా పార్టీకి కష్టపడ్డారు. చంద్రబాబు నిర్వహించిన అనేక సభలకు జనసమీకరణను కూడా వారే దగ్గరుండి చూశారు. సీనియర్ నేతలు పెద్దగా ఆ ఐదేళ్లు పార్టీని పట్టించుకోలేదన్న అభిప్రాయం బలంగా ఉంది. సీనియర్ నేతలకు ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ అందులోనూ యువతకే ప్రాధాన్యత ఇవ్వాలని దాదాపుగా డిసైడ్ అయినట్లు తెలిసింది. ఇప్పటికే కొందరు తమంతట తామే రాజకీయాల నుంచి తప్పుకోగా, మరికొందరు పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు. వారు పార్టీకి భారంగా మారారన్న వాదన బలంగా వినిపిస్తుంది.

### మద్యం సేవించి విధులకు హాజరైన పీలేరు ప్రభుత్వ వైద్యశాల....

## సెక్యూరిటీ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

### డి బి ఎస్ ఎఫ్ బద్దె భాను ప్రకాష్




పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05: అన్నమయ్య జిల్లా పీలేరు మద్యం సేవించి విధులకు హాజరైన పీలేరు ప్రభుత్వ వైద్యశాల సెక్యూరిటీ పై అదేవిధంగా సెక్యూరిటీకి వత్తాసు పలుకుతున్న డ్యూటీ డాక్టర్ మరియు సిబ్బంది పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి అని డి బి ఎస్ ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట నిరసన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి ఏ బి ఎం ఎస్ జేఏసీ, ఎన్ ఎస్ యు ఐ మాల మహానాడు విద్యార్థి సంఘం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మద్దెల. అమృత్ తేజ, బహుజన విద్యార్థి సమైక్య రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ మాల తోటి నరేష్ మాట్లా డుతూ ప్రభుత్వ వైద్యశాల పీలేరులో సెక్యూరిటీ గార్డు విధుల్లో ఉండాల్సిన సమయంలో మద్యం సేవించి హాజరైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇది అత్యంత బాధాకరమైన విషయం అని ఒక వైపు రోగుల ప్రాణాలను రక్షించాల్సిన హాస్పిటల్లో భద్రతా సిబ్బంది ఇలా ప్రవర్తించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.ఇందులో మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, సదరు సెక్యూరిటీ తాగి విధుల్లో ఉన్నా, డ్యూటీ డాక్టర్ మరియు కొంతమంది సిబ్బంది అతనికి మద్దతు తెలిపారు.ఇది హాస్పిటల్లో నిబద్ధత లేకపోవడాన్ని మరియు శ్రమశక్తిని నిర్లక్ష్యం చేయడాన్ని సూచిస్తుంది.ఇలాంటి నిర్లక్ష్య చర్యలు రోగుల ఆరోగ్యానికి, భద్రత కు ముప్పుగా మారతాయి హెచ్చరించారు. కాబట్టి, విధులకు తగిన గౌరవం లేకుండా వ్యవహరించిన సెక్యూరిటీ గార్డు, అలాగే అతనికి మద్దతు తెలిపిన డ్యూటీ డాక్టర్ మరియు ఇతర సిబ్బందిపై తగిన క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు భవిష్యత్తు లో పునరావృతం కాకుండా,హాస్పిటల్లో క్రమశిక్షణ పెంపొందించేందుకు కఠినమైన నిబంధనలను అమలు చేయాలని పత్రిక ముఖంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవించు కున్నారు. సిబ్బంది తీరు మారకపోతే భవిష్యత్తులో ముఖ్యమంత్రి మరియు ఆరోగ్య శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తా మని హెచ్చరించారు.కార్యక్రమంలో %చీూఖ×% అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిసంప త్ కుమార్,నాయకులు రామాంజులు,వెంక టరమణ,రమేష్,లోకవర్ధన్, రామచంద్ర, డి బి ఎస్ ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షు లు మద్దెల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రేమ వివాహం చేసుకోవడంతో .....

## కన్న కూతురిని కత్తితో పొడిచిన కసాయి తండ్రి..





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05: కుప్పం నియోజకవర్గంలో గత వారం ముందు గుడుపల్లి మండలంలోని అగరం కొత్తూరుకు చెందిన కౌసల్య, చంద్రశేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నారు.. వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకోవడంతో పెద్దల సమక్షంలో రాజీ చేస్తామని ఇద్దరిని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దకు పిలిపించిన వైనం.పెద్దల సమక్షంలోనే ఆగ్రహానికి గురైన కౌసల్య తండ్రి శివప్ప కత్తితో కౌసల్య, చంద్రశేఖర్ లపై దానికి పాల్పడ్డాడు.. ఈ ఘటనలో కౌసల్య, చంద్రశేఖర్ కు గాయాలయ్యాయి.కౌసల్య ప్రేమవాహం చేసుకోవడం, నచ్చకపోవడంతోనే శివప్ప కత్తితో దాడి చేసినట్లు సమాచారం. చికిత్స నిమిత్తం గాయపడిన వారిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఘటనపై ఆరా తీస్తున్నారు.పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## సిరికల్చర్ రైతులకు ప్రోత్సాహం అందించి ఆదుకోవాలి

### పట్టు రైతుల సమస్యలపై శాసన సభలో గళం వినిపించిన ఎమ్మెల్యే అమర్



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి05 సిరికల్చర్ రైతులకు ప్రోత్సాహాన్ని ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఆయన పట్టు రైతుల సమస్యలపై శాసనసభలో తన గళం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014 నుంచి 2019 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం పట్టు రైతులను అన్ని విధాలా ప్రోత్సహించి ఆదుకుందన్నారు. అప్పట్లో షెడ్లు, యంత్రాలు, ఎరువులు, పురుగుల మందులను సబ్సిడీ ధరలకు అందించడమే గాక పండించిన గూళ్లకు ప్రోత్సాహంగా ఇన్సెంటివ్ ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టు రైతులను అన్ని విధాల విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్న తరుణంలో పట్టు రైతులకు పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ ను మంజూరు చేయించాలని ఆ రైతాంగం తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

### కుప్పంలో జరిగిన ఘటన పై .....

## జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ప్రెస్ మీట్..



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 05: కుప్పం పట్టణంలోని బి ఆర్ డి ఆసుపత్రి వద్ద వివాహమైన కౌసల్య, చంద్రశేఖర్ లపై కౌసల్య తండ్రి శివప్ప కత్తితో దాడి చేశాడు,ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ..ఈ ఘటనలో ముగ్గురికి తీవ్రగా యాలయ్యాయి... హుటాహుటిన గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలైన వారికి ఆపరేషన్ చేశారు.ఈ ఘటనలో గాయపడిన వారందరూ క్షేమంగా ఉన్నారు. శివప్పను అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం.తన కూతురు కౌసల్య ప్రేమ వివాహం చేసుకోవడంతోనే విచక్షణారహితంగా నలుగురి పై శివప్ప కత్తితో దాడి చేశాడు.ఇలాంటి ఘటనలు ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకుంటాం..

### వంగవీటి రాధాకు...

## ఎమ్మెల్సీ పదవి...

విజయవాడ : విజయవాడ టీడీపీ నేత వంగవీటి రాధాకు రెండు మూడు రోజుల్లో గుడ్ న్యూస్ అందనుంది. ఆయనకు ఎమ్మెల్సీగా చేయడానికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అవుతున్న నేపథ్యంలో బెజవాడ నేతగా ఆయన పేరును టీడీపీ అధినాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశాలు వంద శాతం ఉన్నాయి. ఇప్పటికే వంగవీటి రాధాకు ఈ మేరకు సిగ్నల్స్ కూడా అందినట్లు తెలిసింది. గత ఎన్నిల్లో టిక్కెట్ దక్కకపోయినా కూటమి పార్టీ లకోసం పనిచేయడాన్ని వంగవీటి రాధాకు ప్లస్ పాయింట్ గా మారింది. పార్టీని నమ్ముకుని ఉండటం, ఓటమిపాలయినా పార్టీని అంటిపెట్టుకుని ఉండటంతో చంద్రబాబు వంగవీటి రాధాకు ఫస్ట్ ప్రయారిటీ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారని తెలిసింది. వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చినా కాపు, కమ్మ సామాజికవర్గాలకు ఒకే స్థానంతో ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు. వంగవీటి రాధా గత రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా ఒకసారి మాత్రమే ఎమ్మెల్యేగా గెలిచారు. అది కూడా 2004లో కాంగ్రెస్ నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఆయన అధికార పార్టీలో ఉండటం. ఆ తర్వాత వంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరి మరోసారి తన జెండాను మార్చేశారు. అయితే 2019ఎన్నికల్లో వంగవీటి రాధాకు టిక్కెట్ కేటాయించలేదు. ఇక అప్పటి నుంచి రాధా రాజకీయంగా ఇబ్బంది పడుతూనే ఉన్నారు. వంగవీటి ఇంటి పేరుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ తో ఆయన రాధా మంచి పేరున్నా ఆయనకు కలిసొచ్చే సమయం కోసం ఇప్పటి వరకూ వెయిట్ చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయి తొమ్మిది నెలలు గడిచినా పెద్దగా యాక్టివ్ గా లేకపోయినా అలాగే పార్టీకి విధేయుడిగా ఉంటూనే వస్తుండటం ఆయనకు కలసి వచ్చే అంశంగా చెప్పాలి. జనసేన నుంచి నాగబాబు పేరు ఎమ్మెల్సీ పదవికి ఖరాయింది. అయితే ఈ సమయంలో వంగవీటి రాధాకు ఇస్తారా? లేదా? అన్న చర్చ కూడా జరిగింది. కానీ నాగబాబు వేరు. వంగవీటి రాధా వేరు. ఇద్దరినీ వేర్వేరుగా చూడాలంటున్నారు. రంగా అభిమానులు ఎక్కువగా ఉన్న ఏపీలో ఆయన తనయుడికి ఎమ్మెల్సీ అవకాం కల్పిస్తే వారు కూడా రాజకీయంగా తమకు ఉపయోగపడతారని చంద్రబాబు అంచనా.అందుకే వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఫిక్స్ అయిందని టీడీపీ వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. నాలుగు స్థానాల్లో ఒకటి వంగవీటి రాధాకు కేటాయించిన కారణంగా భవిష్యత్ లో పార్టీకి మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే టీడీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ చేస్తామని చెప్పినా ఆ పార్టీ అధికారంలోకి రాలేకపోవడంతో వంగవీటి రాధా చట్టసభలకు దూరంగానే ఉన్నారు. వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడానికి నారా లోకేశ్ కూడా సుముఖంగా ఉన్నారు. ఇటీవల ఆయన ఆరోగ్యం బాగాలేనప్పుడు స్వయంగా చంద్రబాబు, లోకేశ్ లు వెళ్లి పరామర్శించి వచ్చారు. గత ఎన్నికల్లో ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు ఈ జాబితాలోనే వంగవీటి రాధాపేరు ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చారంటున్నారు. అమరావతి రైతుల ఉద్యమానికి కూడా రాధా సహకరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే మంచిదని అని పార్టీ వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. శాసనమండలిలో ఎమ్మెల్సీ పదవులన్నీ కూటమికే రానుండటంతో అందులోతొలి జాబితాలోనే వంగవీటి రాధా పేరు ఉందన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈరోజు, రేపట్లో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని చెబుతున్నారు. వివాదాలకు దూరంగా ఉండే వంగవీటి రాధా కు పదవి ఇవ్వడం వల్ల కూటమి మొత్తానికి ఉపయోగకరమని మూడు పార్టీలు విశ్వసిస్తున్నాయి.

## ప్రతిపక్షం కమలమేనా...

హైదరాబాద్ : తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా ముందుకొచ్చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు.ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీ ఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు.బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది. మొన్నటికి మొన్న ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పన్ను సడలింపు కలిసి వచ్చిందని కొందరు ఆ పార్టీ నేతలు బలంగా చెప్పారు కూడా. ఇక్కడా అలాంటి ఫలితమే పునరావృతమైందిఇక్కడ బీజేపీ గెలిచిందని చెప్పడం కంటే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే నార్త్ తెలంగాణలో బీజేపీ తన జోరును కొనసాగించింది. అసెంబ్లీ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరు కొనసాగించింది. ఒకప్పుడు అక్కడ బీఆర్ఎస్ చాలా బలంగా ఉండేది. ఇప్పుడు చతికిలపడిపోయింది. ఇలాంటి ఫలితాలు వస్తాయని ముందుగానే కారు పార్టీ భావించి, ఎన్నికల నుంచి తప్పుకుంది.ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు. ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట. టీచర్ ఎమ్మెల్సీపై అధికార కాంగ్రెస్ పెద్దగా ఫోకస్ చేసిన సందర్భం లేదు.బీఆర్ఎస్ తీసుకొచ్చిన జీవో 317 పై వ్యతిరేకంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. బీజేపీ గెలుపు వెనుక ఇది కూడా ఓ కారణమని అంటున్నారు. ఈ విషయంపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. న్యాయ నిపుణులతో మంతనాలు చేస్తోంది. కొద్దిరోజుల్లో ఈ అంశం కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది. జరుగుతున్న పరిణామాలు, ఫలితాలు చూస్తేంటే ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందనే చెప్పాలి.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036